TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 323   గురువారం 31-07-2025   పేజీలు : 06   వేల : 05/-

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

## ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ

**- మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్**



**హైదరాబాద్ జూలై 29:** ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు.ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అలిగి వెళ్లిపోయిన మంత్రి కోమటిరెడ్డి

**- తన రెండు ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసుకున్న కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి**





**హైదరాబాద్ జూలై 29 :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి అలిగి వెళ్లిపోయారు. మంగళవారం నాడు నాగార్జున సాగర్ డ్యామ్ గేట్లు ఎత్తడానికి హైదరాబాద్ బేగంపేట నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ హెలికాప్టర్‌లో బయల్దేరాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రం 10 గంటలు అయినా అక్కడకు చేరుకోలేదు.తమను ఉదయం 9 గంటలకే రమ్మని చెప్పి.. 10 గంటలు దాటినా ఉత్తమ్ కుమార్ రెడ్డి రాకపోవడంపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంతసేపు ఆగాలి అంటూ అలిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఎయిర్‌పోర్టు చేరుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.. అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నాగార్జున సాగర్ బయల్దేరి వెళ్లారు. అక్కడ సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ క్రమంలోనే మంత్రి కోమటిరెడ్డి తన రెండు ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసుకున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోంది

**- వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్**




**అమరావతి జూలై 29 :** ఏపీ రాజకీయాల్లో రెడ్‌బుక్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేశ్ తీసుకొచ్చిన ఈ రెడ్‌బుక్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంచలనంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ కూడా రెడ్‌బుక్‌కు అడ్వాన్స్‌డ్‌గా డిజిటల్ ఉద్యమానికి సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం, కూటమి నాయకుల అండ కారణంగా ఏ అన్యాయం జరిగినా నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేసేందుకు ఒక యాప్ తెచ్చేందుకు సిద్ధమైంది. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు సమావేశమైన వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్.. ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. త్వరలోనే ఒక యాప్ తీసుకొస్తున్నామని.. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగితే వెంటనే ఆ యాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఏపీలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇదే సంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మిథున్ రెడ్డి అరెస్టు బాధాకరమని అన్నారు. తమ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వేధింపులపై ఫిర్యాదుల కోసం పార్టీ తరపున త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.ఫలానా వ్యక్తి, ఫలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని ఆ యాప్‌లో ఫిర్యాదు చేసి, ఆధారాలు అప్‌లోడ్ చేస్తే సరిపోతుందని జగన్ తెలిపారు. ఆ ఫిర్యాదులన్నీ ఆటోమేటిగ్గా తమ డిజిటల్ సర్వర్లలోకి వచ్చేస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులకు సంబంధించిన వీడియోలు, పత్రాలు పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జగన్ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని అన్నారు. చంద్రబాబు ఏదైతే విత్తారో అదే చెట్టవుతుందని చెప్పారు.పార్టీ నిర్మాణ కార్యక్రమంలో పీఏసీ సభ్యులంతా భాగస్వాములు కావాలని వైఎస్ జగన్ కోరారు. పీఏసీ సభ్యులంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలని తెలిపారు. అంతర్గతంగా ఉన్న చిన్న విభేదాలను రూపుమాపి అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. పార్టీ కోసం కష్టపడేది ఎవరన్నదే ఇప్పుడే బయటకొస్తుందన్నారు. పార్టీలో మంచి గుర్తింపు పొందేందుకు ఇదే మంచి అవకాశమని పేర్కొన్నారు. కార్యకర్తల విషయంలో గతంలో మాదిరిగా ఉండదని.. ఈసారి పెద్దపీట వేస్తామని తెలిపారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం

**- ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా భారత్ తిప్పికొడుతుందన్నారు**

**- రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**న్యూఢిల్లీ జూలై 29 :** ఆపరేషన్ సింధూర్‌పై మంగళవారం రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు.కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు.మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న సమయంలో.. పాకిస్థాన్ లొంగిపోయింది

**- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ జూలై 29 :** ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న సమయంలో.. పాకిస్థాన్ లొంగిపోయినట్లు ఆయన తెలిపారు. ఆ పరిస్థితికి దారితీసిన ఘటనలను ఆయన సభలో పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారని, దాంట్లో 25 మంది భారతీయులు, ఓ నేపాలీ ఉన్నారన్నారు. ఏప్రిల్ 30వ తేదీన సీసీఎస్ మీటింగ్‌లో సింధూ నదీ జలాలపై నిర్ణయం తీసుకున్నామన్నారు. పాకిస్థానీ పౌరుల్ని వెనక్కి పంపామన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మీ, జేకే పోలీసులు ఉగ్రవాదులకు గట్టి బదులు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.మే 9వ తేదీన పాకిస్థాన్‌పై దాడి కోసం ఆర్మీకి ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి షా చెప్పారు. 11 ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశామన్నారు. నూర్ ఖాన్ ఛక్లా, మురిద్, సుగుర్దా, రఫికీ, రహిమ్ ఖాన్, జాకోబాబాద్, భోలారిని ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఆరు రేడార్లను, సర్ఫేస్ టు ఎయిర్ ఆయుధాలను ధ్వంసం చేశామన్నారు. ఎయిర్ బేస్‌లను టార్గెట్ చేయలేదని, కానీ భారత్‌లో ఉన్న పౌర ప్రాంతాలను పాకిస్థాన్ అటాక్ చేసే ప్రయత్నం చేసిందన్నారు. పాకిస్థాన్ తన దాడులకు చెందిన అన్ని రకాల సామర్థ్యాలను కోల్పోవడంతో, ఆ దశలో ఆ దేశానికి మరో అవకాశం లేకుండా పోయిందని, అప్పుడు పాకిస్థాన్ లొంగిపోయినట్లు అమిత్ షా తెలిపారు.మే 10వ తేదీన పాకిస్థాన్ డీజీఎంవో.. దాడుల్ని ఆపేస్తున్నట్లు సాయంత్రం 5 గంటలకు ఫోన్ చేశారన్నారు. అయితే అడ్వాంటేజ్ ఉన్న సమయంలో ఎందుకు అటాక్ చేయలేదని ప్రశ్నిస్తున్నారని, కానీ ప్రతి యుద్ధానికి ఓ సామాజిక కోణం ఉంటుందని మంత్రి అన్నారు. 1951, 1971లో జరిగిన యుద్ధాల గురించి ఆయన వెల్లడించారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను నెహ్రూ అప్పగించారని, షిమ్లా ఒప్పందంలో దాన్ని డిమాండ్ చేయలేదన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# రేషన్ కార్డు సరే మహాలక్ష్మి పథకం కింద మహిళకు 2500 రూపాయలు ఎక్కడ

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్ (మన వెలుగు) జూలై 30 :** ఇచ్చోడ మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఇచ్చోడ మరియు సిరికొండ మండలాలకు చెందిన వివిధ గ్రామాల ప్రజలు మంజూరైన లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ సరే కానీ మహిళకు 2500 వేలు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం ఏమైంది అని అన్నారు కళ్యాణ లక్ష్మి పథకంలో బాగంగా ఇస్తానన్న తులం బంగారం ఏమైంది అని అన్నారు ప్రజలు ఎవరుకూడా రేషన్ బియ్యం దళారుకు అమ్మవద్దు అని అన్నారు అలా చేస్తే మీ రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా ,జేసీ శ్యామలాదేవి,ఆర్డీవో స్రవంతి,డిఎస్వో వాజిత్ ఆలీ ,తైసీల్దార్ ఇచ్చోడ ,సిరికొండ మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సి ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**బోథ్ (మన వెలుగు) జులై 30 :** ఇచ్చోడ మండలం లోని పిహెచ్సి ను బుధవారం రోజు సందర్శించిన జిల్లా వైద్యాధికారి, నరేందర్ రాథోడ్, ఆస్పత్రిలోని రికార్డులను, మరియు, ల్యాబోరెటరీ, ఫార్మసీ, ప్రస్తుతి వార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు మరియు సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం జాగ్రత్త వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ,కిరణ్ కుమార్ , మరియు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు అమోఘం



**పినపాక (మన వెలుగు) జూలై 30 :** అశ్వాపురం : విపత్కర పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవ అమోఘమని అశ్వాపురం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల లో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ మనిద్దరం పాల్గొని మాట్లాడుతూ రసాయన, జీవ, రేడియోధార్మిక, అణు సంబంధిత విపత్తు లను ఎదుర్కొనే సందర్భంలో నేషనల్ డిజాస్టర్ రెస్పా న్స్ ఫోర్స్ ప్రజలను భూకంపాలు, తుఫాన్లు లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు పాటించవలసిన పద్ధతులను వివరించారు. సీపీఆర్ లాంటి పద్ధతుల ద్వారా ప్రజల ప్రాణాలను ఎలా కాపాడవచ్చో తెలుసుకోవాలని విపత్కర పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవ అమోఘమని, అన్నారు అనంతరం ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రజలను కాపాడే పద్ధతులను ప్రత్యక్షంగా తమ బృందం ద్వారా ప్రయోగాత్మకంగా చూపించారు.ఈ కార్య క్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు ఎన్డీఆర్ఎఫ్ కమాండర్ రజిత్ దర్ప కళాశాల విద్యా ర్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వినతిపై తక్షణమే స్పందించిన కలెక్టర్

### - టీ.సీ,లు ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని ఫిర్యాదు
### - అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్లి టీ.సీలు ఇప్పించిన జిల్లా పాలనాధికారి
### - కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో చేరిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని బాధిత విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు కలెక్టర్ తానే స్వయంగా ప్రైవేట్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు టీ.సీలు ఇప్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో కలెక్టర్ వాహనాన్ని గమనించిన బాధిత విద్యార్థులు కలెక్టర్ ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కమ్మర్పల్లిలోని శ్రీ భాషిత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన తాము, ఫీజు భారం భరించే స్థోమత లేక ఈ ఏడాది స్థానికంగా గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్ లో చేరడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే టీ.సీ కోసం గడిచిన పక్షం రోజుల నుండి ప్రైవేట్ కాలేజీ చుట్టూ తిరుగుతున్నా, తమకు టీ.సీ ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తాము అన్ని ఫీజులు చెల్లించామని, అయినా కూడా సుమారు 15 మంది విద్యార్థులకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో టీ.సీ అందించేందుకు ఈ రోజే (బుధవారం) చివరి గడువు అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్ళి నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థులకు టీ.సీలు ఇవ్వకుండా పక్షం రోజుల నుండి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వారికి నచ్చిన కాలేజీలో చదివే స్వేచ్ఛ ఉందని, సెకండ్ ఇయర్ కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇప్పటికిప్పుడు టీ.సీలు ఇవ్వాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ప్రసాద్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీ.సీలు ఇప్పించి, ప్రభుత్వ కాలేజీలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చూపిన చొరవతో నిమిషాల వ్యవధిలో తమ సమస్య పరిష్కారం అయ్యిందని, ఫీజుల భారం పడకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా తమను ఆదుకున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. విద్యార్థుల వినతిపై కలెక్టర్ సత్వరమే స్పందించి, సమస్యను స్వయంగా దగ్గరుండి పరిష్కరించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

# 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ


### - దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** బీసీ బిల్లుల సాధన కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ను బుధవారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు.ఎమ్మెల్సీ కవిత పాయింట్స్ ఆగస్టు 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు.తెలంగాణ జాగృతి,యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయడం లేదని ప్రశ్నించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని.. పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.72 గంటల నిరాహార దీక్షకు అనుమతి కోసం దరఖాస్తు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని జాగృతి నాయకులు దరఖాస్తు చేశారు.సెంట్రల్ జోన్ డీసీపీకి ఈ మేరకు దరఖాస్తు లేఖను అందజేశారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కవిత చేపట్టబోయే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### - ప్రజా పాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు
### - గత బి ఆర్ ఎస్ పాలనలో ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదు
### - ఇందిరమ్మ పల్లె ప్రగతిలో భాగంగా లబ్ధి దారులకు నూతన రేషన్ కార్డులు అందజేత



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** ఇందిరమ్మ పల్లె ప్రగతిలో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజు పల్లి, పగిడిపల్లి గ్రామాలలో చిన్న గూడూరు ఎమ్మార్వో ఏస్ సంపత్ కుమార్,ఎంపిడివో యాకయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్,మాజీ జడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి,లు పాల్గొని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు,అనంతరం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డు జారితో సన్నబియ్యం ఇస్తూ ప్రతి పేదవాడు కడుపు నిండా అన్నం తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు,అనంతరం లబ్ధి దారుల మోహంలో చిరునవ్వులు చిందించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీకాంత్,కారోబారు సత్యహరి,కాంగ్రెస్ నాయకులు,పట్ల కిరణ్,జక్కుల యాకన్న,మూల రంజిత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పట్ల గంగన్న,మూల పాపిరెడ్డి,మహిళలు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# 30 లక్షలతో సొసైటీ గోదాం నిర్మాణానికి భూమి పూజ

### - బీసీలకు అన్యాయం చేసిన పార్టీ బి ఆర్ ఎస్
### - బిఆర్ఎస్,బిజెపి తోడుదొంగలు
### - రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కలిసి పనిచేశాయని,అందుకే టిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని, బిజెపి, బిఆర్ఎస్ తోడు దొంగలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి విమర్శించారు.ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో రామడుగు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 30 లక్షల నిధులతో గోదాం నిర్మాణానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ,ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి,తెలంగాణ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడు దొంగలని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత.. నేడు బీసీ నిదానం ఎత్తుకుంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిందని,బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు ఇచ్చి పార్లమెంట్లో ఎంపీలు మాట మార్చారని విమర్శించారు.వైఎస్ బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇస్తే,గత ప్రభుత్వం బీసీలకు 27 శాతనికి తగ్గించరని అన్నారు.కాంగ్రెస్ ఆలోచన విధానాన్ని గమనించాలని అన్నారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్కార్డు ఇవ్వలేదని, 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు,సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్కార్డులతోపాటు అనేక పథకాలు అమలుచేస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనా విధానాన్ని ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ప్రభుత్వమని తెలిపారు. సన్నబియ్యం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3వేల కోట్ల భారం పడుతుందన్నారు మోదీ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తుందని బీజేపీ వారు చెప్పుకుంటున్నారని, వారు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారని, అక్కడ ఎందుకు ఇవ్వలేదో కూడా చెప్పాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ రాజేందర్, సొసైటీ డైరెక్టర్లు శంకర్, మైపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాల్ రాజ్, అమృత పూర్ గంగాధర్ డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచంద్ర గౌడ్, సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మధు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీవీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూలై 30 :** తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ విద్యార్థుల ఆశయాలను నిలబెట్టింది ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు నిధులు నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి దేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు తెలంగాణ విద్యార్థి పరిషత్ నాటి నుంచి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు.టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య %-% ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు .టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య %-% ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయ్ అన్నారు టీజీవీపీ అనునిత్యం విద్యార్థుల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమం లో బోధన్ డివిజన్ అధ్యక్షుడు నగేష్ జిల్లా కార్యదర్శి వినయ్ కార్యకర్తలకు సుజిత్ , నిఖిల్, అఖిల్ ధర్మేందర్ ,మహేష్ ,సిద్దూ సర్వేష్ తదితలు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి, మోర్తాడ్ లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## - ఆయిల్ పామ్ నర్సరీ సందర్శన





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** కమ్మర్పల్లి,మోర్తాడ్ మండల కేంద్రాలలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్మర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కమ్మర్పల్లి పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డు, లాబొరేటరీ, ఫార్మసీ గదులను తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, గర్భిణీ మహిళల వివరాల నమోదు, వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, సబ్ సెంటర్ల పరిధిలో కొనసాగుతున్న ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న ముందస్తు చర్యలు తదితర అంశాలపై పనితీరును సమీక్షించి, రికార్డులను పరిశీలించారు. ప్రతి గర్భిణీకి సంబంధించి రిజిస్ట్రేషన్ తప్పనిసరి జరగాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు గర్భం దాల్చిన ప్రతి మహిళ వివరాలు నమోదు చేయించి, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. లింగ నిర్ధారణ కోసం ఎవరైనా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం చేసేందుకు అవకాశాలు ఉన్నందున, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే ఆశాలు, ఏఎన్ఎం లు నిశిత పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ, అబార్షన్ లు వంటివి జరుగుతున్నట్లు గమనిస్తే, పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీలకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాల్లోని సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను తనిఖీ చేశారు. కమ్మర్పల్లి ఎరువుల గోడౌన్ లో స్టాక్ బోర్డుపై వివరాలు ప్రదర్శించకపోవడం గమనించిన కలెక్టర్, సొసైటీ కార్యదర్శిని నిలదీశారు. అప్పటికప్పుడు స్టాక్ వివరాలు రాయించారు. సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ రైతులకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు.

**ఆయిల్ పామ్ నర్సరీ సందర్శన :-** కాగా, ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గల ఆయిల్ పామ్ నర్సరీని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. నర్సరీలోని మొక్కలు ఆరోగ్యకరంగా పెరుగుతుండడం చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. లక్షన్నర ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు సరిపడా మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని నర్సరీ నిర్వాహకులు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ, రైతులు ఆయిల్ పామ్ సాగు విరివిరిగా చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూలై 30 :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసిపి నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఎస్సైలు గోవింద్, శివరాం మరియు సిబ్బంది. టౌన్-5 నిజామాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం 80 క్వాటర్స్ లో వ్యభిచార గృహం పై రైడ్ చేసి ఇద్దరు ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు, ఐదుగురు విటురాల్లు, 9 సెల్ ఫోన్స్, 93,250 రూపాయల నగదు తో పాటు రెండు కండోమ్ ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం అయిదవ పోలీస్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు. అయితే ఇదే నాగారం ప్రాంతంలో 80 క్వార్టర్స్ లో ఈ వ్యభిచార ముఠా గత కొన్ని నెలలుగా ఈ దందా కొనసాగిస్తున్నట్లు స్థానికుల అందిస్తున్న సమాచారం మేరకు తెలిసింది. అస్సి క్వార్టర్స్ గా పిలువబడే ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం నగరంలో ఈ ప్రాంతంలో అపార్ట్మెంట్ ల మాదిరిగా నాణ్యత లేకుండా నిర్మించి ఎవరికి ఇవ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఆ ప్రాంతవాసులు అందులో కొంతమంది ఇందులేని వారు నివాసముండగా మరికొందరు మైనారిటీకి చెందిన ఓ బడా నేత ఈ వ్యభిచారంట నడిపిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలుస్తుంది. స్థానికుల కథనం ప్రకారం ఐదవ టౌన్ నుండి అస్సి క్వార్టర్స్ లో ఉన్న ఈ అపార్ట్మెంట్ వరకు సదరు ఈ వ్యభిచార దందా నడిపించే వ్యక్తి తన మనుషులను ఐదవ పోలీస్ స్టేషన్ నుండి మూడు ప్రాంతాల్లో నిత్యం నిఘా ఉంచుతూ ఎవరైనా ఆ ప్రాంతం గుండా కొత్తవారు గాని కొత్త వాహనాలు గాని అటువైపుగా వస్తే వెంటనే సదరు వ్యక్తికి ఫోన్ చేసి మరి సమాచారం అందిస్తారు. వెంటనే ఆ ముఠా కు చెందిన బడా వ్యక్తి అప్రమత్తం అయ్యి ఆ ప్రాంతమంతా ఖాళీ చేయించే వారిని స్థానికుల ద్వారా సమాచారం అందుతుంది.

# బీసీ బిల్లు కోసం 72 గంటల నిరాహారదీక్ష

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 29 :** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యునైటెడ్ ఫూలే ఫ్రంట్, బీసీ సంఘాల నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆగస్టు 4వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు ఇందిరాపార్క్ లోని ధర్నా చౌక్ లో నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ చేసిన పోరాటాలకు దిగివచ్చే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బీసీల కోసం రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని కానీ ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీనే పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు కూడా ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పకుండా పార్టీ పరంగా ధర్నా చేస్తామని పిలుపునివ్వడం బీసీలను వంచించడమేనన్నారు.రాష్ట్ర హైకోర్టు చెప్పింది కాబట్టి సెప్టెంబర్ నెలాఖరులోకా ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తోందని.గడువులోగా ఎన్నికలు నిర్వహించడం ఎంత ముఖ్యమో.. బీసీలకు రిజర్వేషన్ల కోటా పెంచడం కూడా అంతే ముఖ్యం అన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే, రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయలేదని ప్రశ్నించారు. తమిళనాడులో ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఆ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాటు న్యాయపోరాటం చేసి రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలోనూ ఎన్నికలు నిర్వహించాల్సిన అత్యవసరం ఏదీ లేదని.. రిజర్వేషన్ల కల్పనే ముఖ్యమన్నారు. బీసీ సీఎం, బీసీ పీఎం అంటున్న బీజేపీ తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎందుకు అడ్డుతగులుతోందని ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం శూన్యమన్నారు.ఆర్డినెన్స్ విషయంలోన్యాయపోరాటం ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రపతి బిల్లులకు ఆమోదం తెలిపితే సంతోషమని.తెలుపకుండా రిజెక్ట్ చేస్తే మరోసారి శాసనసభ, శాసన మండలి ఆ బిల్లులకు ఆమోదం తెలిపితే రిజర్వేషన్లు అమలు చేసుకోవచ్చన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఎన్నో అవకాశాలు ఉన్నా తన బడే భాయ్ నరేంద్ర మోదీని రక్షించడం కోసమే రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. బీజేపీతో ఉన్న ఒప్పందంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచాలంటే వెంటనే హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తాం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారని.ఢిల్లీలో ధర్నా అంటే అదేమైనా సత్రం భోజనమా అని ప్రశ్నించారు.మంత్రి పొన్నం బాధ్యతారాహిత్యంగామాట్లాడుతున్నారని మండిపడ్డారు.ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష చేస్తే అప్పటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ఇప్పుడు బీసీ బిల్లుల కోసం అదే తరహాలో నిరాహారదీక్ష చేస్తానని స్పష్టం చేశారు. నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామని.ఒకవేళ పర్మిషన్ ఇవ్వకుంటే ఎక్కడ ఉంటే అక్కడే నిరాహారదీక్షకు దిగుతానని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తుందని ప్రకటిస్తే సంతోషించామని.అది బూటకమని తేలిపోయిందని యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూస్తే ఆ పార్టీకి సమాధి కడుతామని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. సమావేశంలో యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి,యూపీఎఫ్ నాయకులు నవీన్ ఆచారి, కొట్టాల యాదగిరి,పూసల శ్రీనివాస్, కుమారస్వామి,నరేశ్,మాధవి, వరలక్ష్మీ, రామ్ కోటి, విజయేంద్ర సాగర్, లలితా యాదవ్,గొరిగె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేస్తున్న అధికారులకు ఘనంగా వీడ్కోలు

## - టీజీఓ సంఘం ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవంపదవీ విరమణ చేస్తున్న అధికారులకు ఘనంగా వీడ్కోలు

## - టీజీఓ సంఘం ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 30 :** నిజామాబాద్ జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు అధికారులు ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహన్, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డీ రమేష్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథ చారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన ఏ.పీ.ఓలు లక్ష్మారెడ్డి, పీ.వీ.రమణల ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. వారు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒకేసారి ఐదుగురు అధికారులు పదవీ విరమణ చేస్తుండడం జిల్లా యంత్రాంగానికి ఎంతో లోటు అని అన్నారు. అయితే ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో ఎలాంటి రిమార్క్స్ లేకుండా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లేకుండా ఉద్యోగులు విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సి వస్తుందని అన్నారు. పదవీ విరమణ చేస్తున్న అధికారులు వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విరమణ పొందిన అధికారులు తమకు నచ్చిన వ్యాపకాన్ని ఎంచుకుని మానసిక ప్రశాంతతతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన జీవనం వెళ్లదీయాలని సూచించారు.అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ, రిటైర్ అవుతున్న ఐదుగురు అధికారులు కూడా ఎంతో సమర్థవంతంగా సేవలు అందించారని ప్రశంసించారు. వారితో కలిసి పని చేసిన సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాగా, తమ ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ చేస్తున్న అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఆయా శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్

## - ప్రిన్సిపల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి



**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూలై 30 :** రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ ప్రిన్సిపల్ లు విద్యార్థుల ఆధార్ గుర్తింపు,బయోమెట్రిక్ అటెండెన్డెన్స్ విధానాన్ని అమలు చేయడానికి విద్యార్థుల బయోడేటా,ఆధార్ ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజ్డ్ టైం టేబుల్ ప్రకారము కళాశాల లో తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టను పూర్తి చేసి,విద్యార్థుల ప్రతిభను గుర్తించి, చదువులో వెనకబడిన విద్యార్థుల పై అధ్యాపకులు శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం 4,386 మంది విద్యార్థులు చేరారని,పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు.అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్ మరమ్మత్తులు,విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.

# స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం

## - స్నేహం జీవితంలో చాలా ముఖ్యమైనది,శాశ్వతంగా నిలిచేది



**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూలై 30:** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణానికి చెందిన కంకణాల రాజేశ్వర్ హైదరాబాద్ నగరానికి ఈశాన్య దిశలో గల ముఖ్యమైన ప్రాంతం డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ (డాక్టర్ అయ్యగారి సాంబశివరావు) లో నివాసం ఉంటున్న కోరుట్ల పట్టణానికి చెందిన ఆత్మీయ మిత్రుడు రెబ్బ శ్రీనివాస్ (వెబ్ డిజైనర్) ను బుధవారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ స్వగృహంలో కంకణాల రాజేశ్వర్ (ప్రముఖ కవి, రచయిత, చరిత్ర పరిశోధకుడు, వ్యాఖ్యాత) కలుసుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. ప్రఖ్యాత పిస్తా హౌస్ లో ఇష్టమైన రుచికరమైన భోజనాల్ని ఆరగించారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ అశేష పాఠకుల విశేష ఆధారాభిమానాలు పొందుతున్న "విశ్వ సమయం" దిన పత్రిక ఎడిటర్ నాగుల వినోద్ తో ఫోన్ లో మాట్లాడుతూ స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం... స్నేహమేరా నాకున్నదీ... స్నేహమేరా పెన్నిదీ... ఈ పాట వినని సినీ అభిమాని ఉండరు. 1974లో ఈ సినీ గీతాన్ని డాక్టర్ సి.నారాయణరెడ్డి సీనియర్ ఎన్టీఆర్ నటించిన "నిప్పులాంటిమనిషి" చిత్రంలోనిది ఈ సాంగ్. స్నేహితుల మధ్య ఉండే బంధాన్ని గొప్పగా చెప్పిన చిత్రం అది అని, బంధంగా పుట్టకపోయినా అనుబంధంగా రూపుదిద్దుకొని కలిసిన సమయం నుండి కడదాకా నీడనిచ్చేదే స్నేహం. ఈ లోకంలో ప్రతి మనిషికి దేవుడు ఇచ్చిన అద్భుతమైన వరం స్నేహం. కష్టాల్లో తోడు, సంతోషాల్లో భాగస్వామ్యం అవుతూ జీవితంలో వెలుగులు నింపేది స్నేహితుడే. చిన్న హాస్యం, పెద్ద అభిమానం, ఈ రెండూ కలిస్తేనే నిజమైన స్నేహం. నిజమైన స్నేహం అంటే ఎల్లప్పుడూ కలిసి ఉండటం కాదు. మనం ఎంత దూరంగా ఉన్నాహృదయపూర్వకంగా కనెక్ట్ అయి ఉండడం. స్నేహాన్ని నిలబెట్టుకోవడానికి వేలకొద్దీ బహుమతులు అవసరం లేదు. స్నేహితులకు కావలసిందల్లా ప్రేమానుబంధాలతో కూడిన మాటలు అని రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ అన్నారు.

# నూతన ఆవిష్కర్తల పరిచయ కార్యక్రమం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 29 :** నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల లో మంగళవారం తెలంగాణ ఆవిష్కరణల విభాగ ఆధ్వర్యంలో "నూతన ఆవిష్కర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికీ అప్పుడు కొత్తగా వచ్చే ఆవిష్కరణలు సమాజానికి మేలు చేస్తాయని, చదువుతో సంబంధం లేకుండా కుడా కొత్త కొత్త ఆలోచనలతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఔత్సాహిక విద్యార్థులు వివిధ రకాల ఆవిష్కరణల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి,డి.ఎస్.ఓ. గంగకిషన్,విషయ నిపుణులు ఏం.కృష్ణ రెడ్డి,ప్రముఖ ఆవిష్కర్త నరసింహాచారి,సభ్యులు రమేష్,అనూష,సమన్వయకర్త డా. ముత్తెన్న,డా. ఏ. చంద్రశేఖర్, గ్రంథాలయాధికారి పూర్ణ చందర్ రావు, ఎన్.సి.సి.అధికారి లెఫ్టినెంట్ డా. రామస్వామి, డా.రమేశ్ గౌడ్, తదితర అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# మేడిపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన తుంగతుర్తి రవి

## - విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి

## - హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం, మెస్ చార్జీల పెంపు హర్షనీయం



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జూలై 29 :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబుతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను, నిత్యం పెడుతున్న ఆహార పట్టికను,తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ, నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్, వాటర్ ట్యాప్స్, శానిటేషన్, ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి, ప్రణయ్, నాగరాజు, శ్రీకాంత్, ఉపేందర్, సాయి, అజయ్ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలు,వాగులను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 29 :** సిరికొండ మండలంలో గల కొండూరు మరియు తుంపల్లి గ్రామాలలో వరద ప్రభావితానికి గురయ్యే బ్రిడ్జిలను స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఈ దిగువ ప్రదేశాలను పర్యవేక్షించడం జరిగింది. కొండూరు గ్రామ సరిహద్దులో గల వాగు,తుంపల్లి నుండి పాకాల మార్గ మధ్యలో గల కప్పల వాగు,సిరికొండ నుండి న్యావనంది మార్గమధ్యలో గల వాగు దొ%శీ%డ్ల వాగు మొదలగునవి క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతున గ్రామ ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ, ప్రజల భద్రతకు సంబంధించి కీలక సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా, గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల అవసరం, ప్రాముఖ్యత గురించి వివరించి, ప్రతి గ్రామంలో వీటిని ఏర్పాటు చేసుకో వాలని గ్రామ ప్రజలను ప్రోత్సహించారు. ఈ సందర్భం గా ధర్పల్లి ఇన్స్పెక్టర్ బిక్షపతి సిరికొండ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బ్లాక్‌బస్టర్ సీక్వెల్.. పక్కానే కానీ



బాలీవుడ్లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్లలో 'భజరంగి భాయిజాన్' ఒకటి. 'బాహుబలి' రిలీజైన కొన్ని వారాలకే విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్నందుకుంది. బాలీవుడ్లో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన తొలి చిత్రంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ కెరీర్లో కంటెంట్ పరంగా కూడా బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా దీన్ని చెప్పొచ్చు. ఈ సినిమాకు సీక్వెల్ తీయడం గురించి ఎప్పట్నుంచో చర్చ జరుగుతోంది. ఈ మూవీకి కథ అందించిన విజయేంద్ర ప్రసాదే.. సీక్వెల్ కోసం ఒక లైన్ రెడీ చేశారు. దాన్ని గతంలో సల్మాన్ ఖాన్‌కు చెబితే.. ఆయన ఆసక్తి ప్రదర్శించారని కూడా అన్నారు. కానీ తర్వాత ఏమైందో తెలియదు. ఐతే ఇప్పుడు దర్శకుడు కబీర్ ఖాన్ 'భజరంగి భాయిజాన్' సీక్వెల్ గురించి మాట్లాడాడు. ఆ సినిమా కచ్చితంగా తీస్తామని ప్రకటించారు. కానీ అందుకోసం తొందరపడమని స్పష్టం చేశాడు. "అన్ని సినిమాల సీక్వెల్స్, ఫ్రాంఛైజీలు మంచి స్పందన తెచ్చుకుంటున్నాయి. అలాంటి సమయంలో భజరంగి భాయిజాన్ సీక్వెల్ చేయడం మంచి ఆలోచనే అవుతుంది. గత రెండు దశాబ్దాల్లో అత్యంత ఆదరణ పొందిన చిత్రాల్లో ఒకటైన చిత్రం ఇది. కానీ ఆ సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవడానికి, స్వప్రయోజనాల కోసం సీక్వెల్ తీయాలనుకుంటే కరెక్ట్ కాదు. మేం సీక్వెల్ చేస్తే.. అది ఫస్ట్ పార్ట్ కంటే గొప్పగా ఉండాలి. అలాంటి కథ ఎప్పుడు రెడీ అయితే అప్పుడు సినిమాను మొదలుపెడతాం. అది ఈ ఏడాది కావచ్చు. వచ్చే ఏడాది కావచ్చు. ఇంకా టైం పట్టొచ్చు. కానీ కథ గొప్పగా తయారైనపుడే సినిమా మొదలవుతుంది" అని కబీర్ ఖాన్ చెప్పారు. మరి అంత గొప్ప కథను మళ్లీ విజయేంద్ర ప్రసాదే ఇస్తారా.. లేక కబీర్ వేరే రచయితల సాయంతో స్క్రిప్ట రెడీ చేస్తారా అన్నది చూడాలి.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సీతక్క,షబ్బీర్ అలీ భరోసా



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 29 :** నిజామాబాద్ నగర జర్నలిస్టులకు నగరంలో అందుబాటులో ఉన్న రెండు ప్రభుత్వ స్థలాలను ఇచ్చి తీరుతామని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి వారు ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని గంగా స్తాన్ లోని ప్రభుత్వ భూమి రూరల్ నియోజకవర్గంలో ఉన్నందున ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో మాట్లాడి జర్నలిస్టులకు కేటాయిస్తా మని సీతక్క,షబ్బీర్ అలీ మాటిచ్చారు. నగరంలో ప్రత్యామ్నాయంగా ఎక్కడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేని కారణంగా గంగా స్థాన్ లోని ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీతక్క,షబ్బీర్ అలీ కలెక్టర్ కు సూచించారు. ఉర్దూ జర్నలిస్టుల కోసం అర్సపల్లి శివారులోని నిజాంసాగర్ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిని కేటాయించాలని వారు కలెక్టర్ ను ఆదేశించారు. గతంలో ఈ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన విషయాన్ని షబ్బీర్ అలీ గుర్తు చేశారు. మిగిలిన స్థలాన్ని ఉర్దూ జర్నలిస్టులకు ఇచ్చేందుకు వీలుగా ప్రక్రియ మొదలు పెట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు సీతక్క,షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు జమాల్పూర్ గణేష్, పాకాల నర్సింలు,పంచరెడ్డి శ్రీకాంత్,వాగ్మరే శుభాష్,ప్రమోద్ గౌడ్,కత్తుల రాజేష్, ఇంజమూరి మధు,మండే మోహన్,భూపతి, పప్పా ఖాన్,గౌస్ ,నాయీమ? మర్, ఆనంద్పాల్, మాజిద్, అసద్,అఫ్జల్,ఖలీద్ తదితరులు సీతక్క,షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు.

# మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డును అందుకున్న డా. నరేష్ కుమార్ గజ్జల






**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జూలై 26 :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ లో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన,నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టీఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్, ఓఎన్ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

# క్రిక్ భాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జక్క వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 26 :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పి అండ్ టి కాలనీలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వెనకాల క్రిక్ బాక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నూరి పోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని "క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం. భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు, మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది, అని అన్నారు. క్రిక్ బాక్స్ ఏర్పాటు చేసిన నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రత్నం హిట్టు కొట్టడం అత్యవసరం



హరిహర వీరమల్లు హిట్టవ్వాలనేది కంటెంట్ మీద ఆధారపడినప్పటికీ దీని గెలుపు పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువ నిర్మాత ఏఎం రత్నంకు చాలా అవసరం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా అదే. అయిదేళ్ల నిర్మాణం. లెక్కలేనన్ని వాయిదాలు. వందల కోట్ల ఖర్చు. ఎదురు చూడటంలోనే సంవత్సరాలు గడిచిపోయాయి. అడిగితే పవన్ ఒక కమర్షియల్ మూవీ అయినా సరేననే వారు. కానీ రత్నం లక్ష్యం అది కాదు. ఎప్పటికి మర్చిపోలేని ఒక విజువల్ గ్రాండియర్ ఇవ్వాలి. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్ చేయని జానర్ ని టచ్ చేయాలి. బాహుబలి లాంటి ల్యాండ్ మార్క్ మూవీ తన బ్యానర్ లో ఎప్పటికీ ఉండిపోవాలి. కరోనా బ్రేకులు, మధ్యలో సెట్లకు జరిగిన ప్రమాదాలు, దర్శకత్వం నుంచి క్రిష్ తప్పుకోవడం లాంటి ఎన్నో అవాంతరాలు వీరమల్లుని చాలా ఇబ్బంది పెట్టాయి. ఇంకో ప్రొడ్యూసర్ అయితే మధ్యలోనే చేతులు ఎత్తేసేవారేమో కానీ రత్నం మాత్రం తప్పుకోలేదు. అన్ని సిద్దమనుకుని రిలీజ్ డేట్ ప్రకటించాక కూడా వాయిదా వేయాల్సి రావడం, విఎఫెక్స్ కంపెనీల చుట్టూ తిరగడం ఇలా మాములు నరకం చూడలేదు. ఆఖరికి నెల రోజుల క్రితం జూలై 24 డేట్ అనౌన్స్ చేశాక సైతం ఫ్యాన్స్ అనుమానంగా చూశారంటే ఈ ప్రాజెక్టు ఎన్ని ఆటుపోట్లు, అవమానాలకు గురయ్యిందో అర్థం చేసుకోవచ్చు. వాటికి సమాధానం చెప్పాలి. ఇంత జరిగినా రత్నం కాన్ఫిడెంట్ గా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల హక్కులను గంపగుత్తగా అమ్మకుండా అడ్వాన్స్ పద్ధతి మీద స్వంతంగా రిలీజ్ చేసేందుకు నిర్ణయించుకున్నారట. కొన్ని ఏరియాలు మినహాయించి దాదాపు ఇదే చేస్తారని సమాచారం. ఇన్ని వాయిదాలు, రిస్కులు భరించి హరిహర వీరమల్లు ఎట్టకేలకు థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# వినడమే జీవన సాఫల్యం



ప్రపంచ శ్రవణ దినోత్సవం అనే విశిష్ట దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 18వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. మన చుట్టూ ఉన్న శబ్దాల ప్రపంచాన్ని, శ్రవణ అనుభూతిని, మరియు శబ్దాల ద్వారా మన సంస్కృతుల, పరిసరాల పట్ల మన బంధాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ దినోత్సవం ఒక విలక్షణమైన వేదిక. శబ్దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం, శ్రవణ సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శబ్ద కాలుష్యాన్ని అరికట్టే శబ్దాలను స్వాగతించడం, వాటిని శ్రద్ధగా విన గలాగడం, వాటి వెనుకనున్న ప్రకృతి, భావం, జీవితాన్ని అర్థం చేసుకోవాలి అనే సంకల్పంతో జరుపుకునే ఈ దినోత్సవం వినికిడి అనే ప్రక్రియను వ్యక్తిత్వ వికాసానికి, పర్యావరణ పరిరక్షణకు, మానవ సంబంధాల మెరుగుదలకూ మార్గంగా చూపుతుంది. ఈ దినోత్సవాన్ని కెనడాకు చెందిన ప్రసిద్ధ స్వరకర్త, శబ్ద పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత అయిన ఆర్. ముర్రే షేఫర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుతారు. శబ్ద భౌగోళిక శాస్త్రానికి పితామహుడిగా గుర్తింపు పొందిన షేఫర్ స్థాపించిన వరల్డ్ సౌండ్‌స్కేప్ ప్రాజెక్ట్ ద్వారా శబ్దాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే ఆలోచనకు బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం వినే సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శ్రవణ నైపుణ్యాలను ప్రజల్లో అభివృద్ధి చేయడం, శబ్ద పర్యావరణంపై అవగాహన పెంపొందించడం. వినడం అనేది కేవలం చెవుల ద్వారా శబ్దాలను గ్రహించడమే కాదు, అది మనసుతో కూడిన అవగాహన ప్రక్రియ. శ్రద్ధగా వినడం ద్వారా ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవచ్చు, గౌరవించవచ్చు. సంభాషణల్లో స్పష్టత, సంబంధాల్లో గాఢత, సమస్యల పరిష్కారంలో లోతైన అర్థం వినికిడి ద్వారానే సాధ్యమవుతుంది. వినడం ఒక జీవిత నైపుణ్యం, అది అభ్యాసంతో బలపడే సామర్థ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు పదిహేను కోట్ల మందికి పైగా వ్యక్తులు శ్రవణ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలు శబ్ద కాలుష్యం వల్ల మరింత తీవ్రంగా మారుతున్నాయి. పరిశ్రమల శబ్దం, వాహనాల మోత, నగరాల్లో పెరిగిన శబ్ద స్థాయిలు, నిరంతరంగా వినిపించే హార్న్‌లు వంటివి మానవ శ్రవణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. శబ్ద కాలుష్యం వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని అధ్యయనాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా రాత్రిపూట శబ్ద స్థాయి 40 డెసిబెల్స్ లోపు ఉండాలి. కానీ భారతదేశం లోని మెట్రో నగరాల్లో ఇది 65 నుండి 85 డెసిబెల్స్ వరకు నమోదవుతోంది. ఈ విషయం శ్రవణ పరిరక్షణకు ఎంత అప్రమత్తత అవసరమో తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ శ్రవణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో శ్రవణ కళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. సౌండ్‌వాక్‌లు ద్వారా ప్రజలను తమ పరిసరాల శబ్దాల పట్ల శ్రద్ధగల వారుగా తయారు చేస్తారు. శ్రవణ కళా ప్రదర్శనలు, శాస్త్రీయ సెమినార్లు, వర్క్ షాపులు, సంగీత కచేరీలు వంటి కార్యాచరణలు వినే సంస్కృతిని అభివృద్ధి చేయడంలో తోడ్పడతాయి. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన థీమ్‌ను నిర్ణయిస్తారు. 2023లో "భవిష్య శ్రవణం" అనే అంశంతో, 2024లో "దూరపు వినికిడి" అనే అంశంతో నిర్వహించారు. ఈ థీముల ప్రకారం కళాకారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకొస్తారు. శ్రవణాన్ని ఒక కళగా, విజ్ఞానంగా, జీవన విలువగా చూడటానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది. భారతదేశంలో కూడా శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నా, అవి పరిమిత స్థాయిలోనే ఉన్నాయి. కొన్ని నగరాల్లో నాయిస్ మ్యాపింగ్ ద్వారా శబ్ద స్థాయిని కొలుస్తున్నారు. మౌన ప్రదర్శనలు, శబ్ద వినికిడి ప్రయోగాలు, కళా కార్యక్రమాలు పలు విద్యా, పర్యావరణ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయినా, వినే సామర్థ్యాన్ని విలువైన శక్తిగా గుర్తించి శ్రద్ధా శ్రవణాన్ని జీవితంలో భాగం చేసుకోవాలనే చైతన్యం ఇంకా విస్తృత స్థాయిలో ఏర్పడాల్సి ఉంది. శ్రవణం ప్రకృతితో మన బంధాన్ని మరింత బలపరుస్తుంది. కోయిల కూత, వర్షపు చినుకుల రమణీయత, అడవి జంతువుల అరుపులు, సముద్ర తరంగాల గర్జనలు – ఇవన్నీ మన శ్రవణ అనుభవాన్ని భౌతికానికి అందని పరవశ స్థాయికి తీసుకెళ్తాయి. ప్రకృతి ధ్వనులను మనసు పోగా వినగల సామర్థ్యం మనల్ని మానవతా వాదులుగా మలచ గలదు. శ్రవణం ఒక ధ్యాన ప్రక్రియ. అది మౌనాన్ని అర్థం చేసుకునే మార్గం. ఈ శ్రవణం ద్వారా మనం ప్రపంచాన్ని మరింత లోతుగా, ప్రశాంతంగా, స్పృహతో చూడ గలుగుతాం. ప్రపంచ శ్రవణ దినోత్సవం వినే సామర్థ్యానికి అంకితమైన ఒక సాంస్కృతిక ఉద్యమంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక రోజు జరుపుకునే కార్యక్రమం మాత్రమే కాదు, శ్రవణాన్ని ఒక జీవన విలువగా అభివృద్ధి చేసుకునే అవకాశం. ఈ దినాన్ని పురస్కరించుకొని మనమందరం ఒక్కసారి చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించుదాం, మౌనాన్ని అలవర్చుకుందాం, శ్రద్ధగా వినే మనస్తత్వాన్ని మన జీవితాలలో నాటుదాం. వినడం ద్వారా అర్థం, అనుభూతి, అవగాహన పెరుగుతుంది. శ్రవణం ద్వారా మనిషి మౌనాన్ని అర్థం చేసుకుంటాడు. ఆ మౌనం లోనే ఉన్నది ప్రకృతి, శాంతి, జ్ఞానం. అందుకే వినే సామర్థ్యం మనకు అనుగ్రహం మాత్రమే కాదు, బాధ్యత కూడా. శ్రవణం మనిషి సంస్కృతికి మూలపునాది. దానిని గౌరవించాల్సిన సమయం ఇది.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో..



వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరొందిన 'ఆ గ్యాంగ్ రేపు', దానికి స్వీకెల్‌గా రూపొందిన 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన టీమ్ నుండి రాబోతున్న మరో క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3'. త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు యోగేష్ కుమార్ మాట్లాడుతూ,'2015లో అనుకోకుండా నేను చేసిన చిన్న ప్రయత్నం వైరలై, మంచి గుర్తింపు తెచ్చింది. 'గ్యాంగ్ రేపు 2: కూడా హిట్ అయ్యింది. నా స్నేహితుడు ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. అందర్ని అలరించే సన్నివేశాలు ఈ చిత్రంలో చాలా ఉంటాయి' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ట్రైలర్‌లోనే దర్శకుడి విజన్ అర్థమైపోతుంది. మంచి టీమ్‌తో చేసిన సినిమా ఇది. అందరూ హార్డ్ వర్క్‌తో చేసిన ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది' అని నిర్మాత నోక్షియస్ నాగ్స్ అన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షియస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు.

# సామాజిక మార్పుకు సాధనం సాహిత్యం

ంటాల గోపాలకృష్ణ, (5 సెప్టెంబర్ 1920 –18 జూలై 1995) తెలుగు సాహిత్య భూమికపై తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయిత, పాత్రికేయుడు, సంపాదకుడు, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్తగా ఆయన సాహిత్య సేవ విస్తృత పరిధిని కలిగి ఉంది. భావ ప్రకటనను సామాజిక బాధ్యతగా స్వీకరించి, సాహిత్యాన్ని సామాజిక మార్పుకు సాధనంగా మలచిన రచయితగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. గుంటూరు జిల్లా రెంటాల గ్రామంలో 1920లో జన్మించిన గోపాలకృష్ణ, బాల్యంలోనే పఠనంపై ఆసక్తి కలిగి చరిత్ర, ఆర్థికశాస్త్రాలలో విద్యాభ్యాసం చేశారు. విద్యాభ్యాసం తరువాత పాత్రికేయ వృత్తిలోకి అడుగుపెట్టి, 'ఆంధ్రప్రభ' పత్రికలో ఉపసంపాదకుడిగా తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఆపై 'ఈనాడు' పత్రికలో కీలక పదవులు నిర్వహించారు. వార్తలను సామాజిక రాజకీయ విశ్లేషణతో సమన్వయం చేస్తూ, నూతన దృక్పథాన్ని పాఠకుల ముందు ఉంచారు. ఆయన రాసిన సంపాదకీయాలు పాఠకుల ఆలోచనా సరళిని ప్రభావితం చేశాయి. పత్రికా రచనను ప్రాణంలా భావించిన గోపాలకృష్ణ, మాతృభూమి, అభ్యుదయ, విజయప్రభ, ఆనందవాణి, ఆంధ్రజ్యోతి వారపత్రిక, స్వాతి మాసపత్రిక, బాలజ్యోతి పిల్లల పత్రిక వంటి అనేక ప్రముఖ ముద్రిత మాధ్యమాల్లో రచనలు కొనసాగించారు. వార్తల వెనుకనున్న సంక్లిష్టతను విశ్లేషించి ప్రజలకు చేరువ చేసే శైలితో ఆయన పాత్రికేయత విలక్షణంగా నిలిచింది. ఆయన కలం మానవీయ విలువలకు ప్రతిబింబంగా మారింది. సాహిత్య రంగంలో కూడా గోపాలకృష్ణ అభినవ దిశల్లో ప్రయాణించారు. ఇది నా కథ కాదు, కాలం కాకిలా ఎగిరింది, మనిషి స్వప్నం వంటి నవలల్లో వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక నిరంకుశత, కుల వ్యవస్థలపై పోరాటం వంటి అంశాలను శక్తివంతంగా చిత్రించారు. ఆయన కథలు చిన్నవైనా భావ వ్యాప్తి లోతుగా, మానవ స్వభావం లోని అంతర్లీన సంఘర్షణలను ప్రతిఫలించే విధంగా ఉండేవి. ఆయన రచనల్లో సామాజిక స్పృహ స్పష్టంగా ప్రతిఫలించేది. అనువాద రంగంలో గోపాలకృష్ణ చేసిన కృషి విశేషంగా నిలిచింది. ముఖ్యంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలకు సంబంధించిన పలు ఆంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించి, అభ్యుదయ భావజాలాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు. అనువాదాన్ని ఆయన భాషాంతరం కాదని భావాంతరంగా చూసారు. భావ గంభీరతను, భాషా సామర్థ్యాన్ని సమన్వయించుతూ చేసిన ఆయన అనువాదాలు తెలుగులో విశిష్టమైన స్థానం సంపాదించాయి. విమర్శా రచనలలో గోపాలకృష్ణ నిర్మాణాత్మక దృష్టితో, నిశితంగా, వాస్తవతను విశ్లేషించగల శైలితో నిలిచారు. వ్యక్తిగత అభిప్రాయాల కన్నా సామాజిక అవసరాలను ప్రతిబింబించగల రచనలవైపు దృష్టిపెట్టి, సమకాలీన సాహిత్యంపై గంభీరంగా స్పందించారు. ఆయన విమర్శలు సాహిత్యాన్ని తన సామాజిక బాధ్యత గుర్తు చేసుకునేలా చేసేవి. సంపాదకునిగా గోపాలకృష్ణ పాత్ర అసాధారణంగా నిలిచింది. అభ్యుదయ రచయితలకు ప్రోత్సాహం ఇచ్చి, వారి రచనలకు పత్రికల్లో చోటు కల్పించారు. నూతన రచయితలను తీర్చిదిద్దడంలో ఆయన నైపుణ్యం ప్రత్యేకమైనది. సంపాదకత్వాన్ని కేవలం పేజీల ఆవరణగా కాక, ప్రజా చైతన్య వేదికగా మలచిన వ్యక్తిగా ఆయన సాహిత్య చరిత్రలో గుర్తింపు పొందారు. సమకాలీన సమస్యలపై మౌలిక విమర్శను మేల్కొల్పే వ్యాసాల ద్వారా పాఠకులలో కొత్త దృక్పథాన్ని పెంపొందించారు. రచయితగా గోపాలకృష్ణను ప్రత్యేకంగా నిలిపే అంశాల్లో ముఖ్యమైనవి – పదజాలంలో స్పష్టత, భావ ప్రకటనలో లోతు, విమర్శలో నిజాయితీ, సంపాదకత్వంలో తాత్త్విక నిబద్ధత. రచనను వృత్తిగా కాక, బాధ్యతగా పరిగణించి, జీవితాన్ని సాహిత్యానికి అంకితం చేసిన అరుదైన ఉదాహరణగా ఆయన నిలిచారు. రెంటాల గోపాలకృష్ణ రచనలు నేటికీ సమకాలీనతను కలిగి ఉన్నాయి. సామాజిక సమస్యలను కేంద్రంగా ఉంచుకుని, మార్పుకు మార్గనిర్దేశం చేసే శక్తిని వాటిలో నిక్షిప్తం చేశారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం, రచనలే ఒక సందేశం. భావసాంద్రతతో కూడిన ఆయన రచనలు పాఠకులను కలచి వేస్తాయేమో కానీ, తేలికగా వదిలిపెట్టవు. ఆయన కలం ప్రశ్నించేది – సమాజాన్ని, చట్టాలను, మనవాణ్ని. ఆయన రచనలను చదవడం ద్వారా మనం మనల్ని మళ్ళీ ఆలోచించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. రెంటాల గోపాలకృష్ణ ఒక రచయిత మాత్రమే కాదు – ఒక అభ్యుదయ దృక్కోణం. సాహిత్యాన్ని మార్పు కోసం, మానవీయత కోసం, సమాజపు అణగారిన గొంతుకలకు మద్దతుగా వినిపించిన ఆత్మగాథగా ఆయన రచనలు నిలిచి పోయాయి. తెలుగు సాహిత్యంలో ఆయన ఒక శాశ్వత శిఖరం. ఆయన రచనలను మనం గౌరవించాలి కాదు – అనుసరించాలి. ఎందుకంటే ఆయన కలం భావాలకు మార్గాన్ని చూపినది, సమాజానికి దిక్సూచి అయినది.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతననం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్‌పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు. నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు. రంగారావు యముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.